మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## కేతకి ఆలయంలో లక్నో ఎమ్మెల్సీ పూజలు



**ఝరాసంగం, ఆగస్టు 24, ప్రభాతవార్త:** ఝరాసంగంలో పార్వతీ దేవి సమేతంగా కొలువుండి భక్తులచే నిత్య పూజలందు కుంటున్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి వారి ఆలయాన్ని లక్నో ఎమ్మెల్సీ అవినాస్ సింగ్ గురువారం బిజెపి నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయానికి చేరకు న్న ఎమ్మెల్సీ అవినాష్ సింగ్‌ను ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆల యంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా అవినాష్ పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శివప్రసాద్, హరికిషన్ జ్యోషి, సంతోష్‌కుమార్, భద్రప్పలు అవినాష్ సింగ్‌ను ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించారు.

## గాంధీ చలన చిత్రాన్ని వీక్షించిన 17,128 మంది విద్యార్థులు

**మెదక్ అర్బన్, ఆగస్టు24 ప్రభాతవార్త:**
జిల్లాలో గాంధీ చలన చిత్రాన్ని 17,128 మంది విద్యార్థులు వీక్షించారని కలెక్టర్ రాజర్షిషా ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యాశాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ, రవాణా శాఖ సమన్వయంతో జిల్లాలో గాంధీ సినిమా ఈ నెల 14 నుండి 24వ తేదీ వరకు ప్రదర్శించబడిందని తెలిపారు. మెదక్ జిల్లాలోని మెదక్ పట్టణం సినీమాక్స్, సాయిదత్త, భారతి, శంకరంపేట (ఎ) లక్ష్మీ, తూప్రాన్ వెంకటేశ్వర, నర్సాపూర్ శ్రీసాయి డీలక్స్, శ్రీని వాస మొత్తం 7 సినిమా థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శించబడిందని తెలిపారు. బస్సులను ఏర్పాటు చేసి ప్రత్యేక రవాణా సౌకర్యం కల్పించి విద్యార్థులను స్కూళ్ల నుండి థియేటర్లకు, తిరిగి స్కూళ్లకు చేర్చడం జరిగిందని, సినిమా ప్రదర్శనలు అన్ని థియేటర్లలో ప్రశాంతంగా ప్రదర్శనలు జరిగాయని, ప్రతి రోజూ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు గాంధీ చలన చిత్రాన్ని జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు తిలకించారని, సినిమా ప్రదర్శ నలకు సంబంధించి థియేటర్లలో అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.



ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్ (ఫైల్)

ముఖ్యమంత్రి రాకతో ఉమ్మడి జిన్నారంలో టీఆర్ఎస్

## కార్యకర్తల నయా జోష్

**-గెలిచి హాట్రిక్ సాధించి కేసీఆర్‌కు బహుమతిగా ఇస్తాం**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**

**గుమ్మడిదల, ఆగస్టు24 ప్రభాతవార్త:**
గుమ్మడిదల మండల పరిధిలోని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మెదక్‌లో జరిగిన బహిరంగ సభకు పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు పాల్గొనడానికి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు స్వాగతం పలికేందుకు మార్గమధ్యలో గుమ్మడిదల టోల్‌గేట్ సమీపాన ఆహ్వాన సభ ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఆహ్వాన సభ విజయవంతమైందని బీఆర్ఎస్ నాయకులు, జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, ఎంపీపీ సద్ది ప్రవీణ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు హుస్సేన్, జిల్లా నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకులు తెలిపారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాత గుమ్మడిదల మండలానికి రావడం ఇదే మొదటిసారి అని, ఐదు నిమిషాల సమయం కేటాయించి ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం నీరు పటాన్‌చెరు నియోజకవర్గం ప్రజలకు అందిస్తామని హామీ ఇవ్వడం, పటాన్ చెరు నియోజకవర్గం నరపజలను ఎంతో ప్రభావితం చేశామని, అభివృద్ధిలో దేశం తెలంగాణ వైపు చూస్తుందని, మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం గెలిపించి పరుగెడుతున్న అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలని ప్రజలను సీఎం కేసీఆర్ కోరారు. అలాగే ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి మూడోసారి పటాన్‌చెరు నియోజకర్గం అభ్యర్థిని గూడెం మహిపాల్‌రెడ్డిని ప్రకటించగా కేసీఆర్ స్వాగత సభ బ్రహ్మాండంగా అనేక రీతులుగా జానపద కళాకారులు, ఒగ్గు కళాశారులు, నృత్య ప్రదర్శనలు వివిధ రకాల విన్యాసాలు, గుర్రపు టాకాంఆలు, పులి వేషాలతో అన్ని రకాల మతాల అధికారులతో స్వాగతాన్ని ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు. సబ్బండ వర్గాల జానపద కళాకారుడు ముద్దంగుల ఎల్లయ్య ప్రదర్శన అందరినీ అకర్షించాయి. మూడోసారి అత్యధిక మెజారిటీతో గెలిచి మంత్రిగా గూడెం మహిపాల్‌రెడ్డిని ముఖ్యమంత్రి కేసీఆర్ దీవిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రాకతో ఉమ్మడి మండలం దాదాపు గా కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపిందని, ఇదే ఉత్సాహంతో రాబో యే ఎన్నికల్లో అతనయధిక మెజారిటీతో బీఆర్ఎస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## నిబంధనల మేరకు గొర్రెలను ఎంపిక చేయాలి : కలెక్టర్



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత గొర్రెల పంపిణీ కోసం నిబంధనల మేరకు జీవలను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ అన్నారు. రెండో విడత గొర్రెల పంపిణికీ జీవల కొనుగోలుకు వెళ్తున్న 4వ ప్రత్యేక కమిటీ అధికారులకు జిల్లా కలెక్టర్‌లో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రత్యేక అధికారి, అసిస్టెంట్ అధికారి, లబ్దిదారులు, పశుసంవర్ధశాఖ డాకర్లు గొర్రెలను ఎంపిక చేసి లబ్దిదారునికి అందజేయాలన్నారు. అధికారులకు ఎలాంటి సందేహాలు వచ్చిన హెల్ప్ సెంటర్‌కు కాల్ చేయాలన్నారు. లబ్దిదారులు కొంత కాలానికే గొర్రెలను అమ్మితే చట్ట రీత్యా చర్యలు తీసుకుంట మన్నారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధశాఖ జెడిజగత్‌కు మార్‌రెడ్డి, డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి, పట్టు పరిశ్రమల శాఖ ఎడీ ఇంద్రసేనారెడ్డి, మైనింగ్ ఏడీ రాఘవరెడ్డి పాల్గొన్నారు.

## ఇబ్రహీంపూర్‌ను సందర్శించిన నాగలాండ్ అధికారులు బృందం



ఇబ్రహీంపూర్‌లో డంప్‌యార్డును సందర్శిస్తున్న నాగలాండ్ బృందం

**సిద్దిపేట రూరల్, అగస్టు 24, ప్రభాతవార్త :** నారాయణరావుపేట మండల పరిధిలోని మంత్రి హరీష్‌రావు దత్తాత గ్రామం ఇబ్రహీంపూర్‌ను గురువారం నాగలాండ్ అధికారుల బృందం సందర్శించారు. ఈ మేరకు గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను నాగలాండ్ 20 మంది అధికారుల బృందం పరిశీలించారు. గ్రామంలోని డంప్ యార్డు, ఇంకుడుగుంతలు, గ్రామ సచివాలయం, హరిత హారంలో నాటిన మొక్కలను పరిశీలించారు. నాగలాండ్ బృందం సభ్యులు, గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు ఉన్నారు.

# భారాస కార్యకర్తల్లో నూతనోత్సాహం

- లక్ష్యానికి మించి జనం రాక
- రామాయంపేట డివిజన్ ఏర్పాటు హామీతో సంబరాలు
- రింగ్ రోడ్డు, మెదక్ మున్సిపాలిటీకి రూ.50 కోట్ల హామీలతో సంబరాలు
- ఏడుపాయల అభివృద్ధికి రూ.100 కోట్ల ప్యాకేజీపై సర్వత్రా హర్షం
- గ్రామ గ్రామానికి 15 లక్షల నిధులతో సర్పంచుల సంతోషం



హాజరైన కార్యకర్తలకు గెలుపు చిహ్నం చూపిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే పద్మ (ఫైల్)

**మెదక్ రూరల్, ఆగస్టు24 ప్రభాతవార్త:**
సమీకృత కలెక్టరేట్ భవనం, ఎస్పీ కార్యాలయం, భారాస జిల్లా కార్యాలయాల ప్రారంభోత్సవానికి సీఎం కేసీఆర్ బుధవారం మెదక్ పట్టణానికి వచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే జిల్లా భారాస అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి ఎంతో నేర్పుతో సభను విజయవంతం చేయాలని పెట్టుకున్న లక్ష్యానికి మించి కార్యకర్తలు హాజరు కావడంతో జిల్లా, నియోజకవర్గ వ్యాప్తంగా భారసా నాయకులు, కార్యకర్తల అనందానికి అవధులు లేకుండా పోయాయి. కేసీఆర్ ప్రారంభ ఉపన్యాసంలోనే పద్మాదేవేందర్‌రెడ్డిని తన బిడ్డగా భావిస్తూ బిడ్డ అడిగిన కోరికలను నెరవేర్చే తండ్రిగా తాను చెప్పిన పనులన్నింటినీ ఒక్కొక్కటికీగా ఆమెదించిన కొలది హాజరైన కార్యకర్తల్లో ఉత్సాహం వెల్లువిరిసింది. గతంలో కేసీఆర్ మెదక్‌కు వచ్చినప్పుడు మెదక్‌ను జిల్లా కేంద్రాన్ని చేస్తానని, జిల్లాకు సంబంధించిన కార్యాలయాలన్నీ పూర్తి చేస్తానని, మెదక్ రోడ్ల మధ్యలో డివైడర్ పెట్టి మొక్కలు నాటిస్తామని, మెదక్ పట్టణాన్ని సుందరవనంగా తీర్చిదిద్దుతామని ఇచ్చిన హామీని తన బిడ్డ పద్మాదేవేందర్‌రెడ్డిని గెలిపిస్తే ఇవన్నీ నెరవేరుస్తానని మాట ఇచ్చినట్లే ప్రజలు పద్మాదేవేందర్‌రెడ్డిని ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించుకున్నారని, దాని ఫలితమే మెదక్ ఇంత అభివృద్ధి చెందిందని, ఇప్పుడు కూడా మెదక్ ఎమ్మెల్యేగా పోటీ చేసే టికెట్ పద్మాదేవేందర్‌రెడ్డికి ఇవ్వడంతో పద్మాదేవేందర్‌రెడ్డి హాట్రిక్ బంపర్ మెజారిటీతో గెలుపొందనుందనే సంగతి ఇప్పుడు హాజరైన ప్రజలను చూస్తుంటే తెలుస్తుందన్నారు. మెదక్ మున్సిపాలిటీకి 50 కోట్ల ప్యాకేజీ, ఏడుపాయలకు 100 కోట్ల నిధులు, నియోజకవర్గంలోని రామాయంపేట అభివృద్ధికి 25 కోట్లు, రామాయంపేటను డివిజన్‌గా ప్రకటించడం, మెదక్ చుట్టూ రింగ్ రోడ్డు, ఘనపూర్ ఆనకట్ట ఎత్తు పెంపు ఇలాంటి హామీలనన్నీ ఖచ్చితంగా నెరవేరుస్తానని, ఈ సారి పోయినసారికంటే రెట్టింపు మెజారిటీతో తన బిడ్డను ఆశీర్వదిస్తే మునుముందు ఇంకా ఫలితాలు మెరుగ్గా ఉంటాయని అనడంతో కార్యకర్తల హర్షం వ్యక్తం చేశారు. మంత్రి హరీష్‌రావు మాట్లాడినప్పు డు ప్రజలు పద్మాదేవేందర్‌రెడ్డి హాట్రిక్ విజయం సాధిస్తుం దని, విజయం సాధించడంతోనే కేబినేట్ హోదా లభిస్తుం దని ఆశాభావం వ్యక్తం చేయడంతో మంత్రి హరీష్‌తో సహా సభపై ఉన్న నేతలందరూ సంఘీభావం తెలిపారు. తన విజయం దాదాపు ఖరారైనట్లుగానే ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి భావిస్తున్నారని, ఉమ్మడి జిల్లాలోని మొత్తం పది స్థానాలు భారాస భారీ విజయంతో అభ్యర్థులను గెలిపించుకొని కేసీఆర్‌కు కానుకగా అందిస్తామని మంత్రి హరీష్‌రావు అన్నప్పుడు సభా ప్రాంగణమంతా ఈలలు, కేరింతలతో మారుమ్రోగిపోయింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాటపై జిల్లా కార్యాలయాలను ప్రారంభించడంతో స్థానిక నియోజకవర్గం స్థాయిలో ఇతర పార్టీ నేతలకు, కార్యకర్తలకు భారాసపై నమ్మకం కుదిరిందని, త్వరలో అన్ని పార్టీల నుండి నేతలు, కార్యకర్తలు భారాసలో చేరడానికి ఉవ్విల్లూరుతున్నారని పద్మాదేవేందర్‌రెడ్డి తెలిపారు.



హాజరైన భారీ జన సందోహం (ఫైల్)



కార్యకర్తల్లో ఉత్సాహం నింపడానికి రసమయి బాలకిషన్ కార్యక్రమాలు (ఫైల్)

## గాంధీభవన్‌లో టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న నాగరాజు

**సిద్దిపేట రూరల్, అగస్టు 24, ప్రభాతవార్త :**
సిద్దిపేట నియోజకవర్గం నుంచి టికెట్ కేటాయించాలని కోరుతూ గురువారం చిన్నకోడూరు మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన న్యాయవాది, డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు తన అనుచరులతో ర్యాలీగా వెళ్లి హైదారాబాద్‌లోని గాంధీభవన్‌లో టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి తన అనుచరులతో ర్యాలీగా హైదారాబాద్‌లోని గాంధీభవన్‌కు తరలివెళ్లారు. గాంధీభవన్‌లో సిద్దిపేట నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి టికెట్ కేటాయించాలని దరఖాస్తు సమర్పించారు. పార్టీ నాయకులు మీసం మహేందర్, సాయికుమార్, ఉడుత జయంత్, ప్రశాంత్, శేషు, మహేందర్, నరేష్, కుమార్‌స్వామి, కనకయ్య, బాబు, నాగరాజు, స్వామి, వినయ్, హరీష్, ఎల్లయ్య, శంకర్, ముత్యం, ప్రశాంత్, నాగరాజు, రాములు, రాజు, కిట్టు తదితరులు పాల్గొన్నారు.



గాంధీభవన్‌లో దరఖాస్తు చేసుకుంటున్న మీసం నాగరాజు

## మంత్రి హరీష్‌రావు అవినీతిని ఎండగడతా : రాములు

**జహీరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అవినీతి అక్రమాలను ఎండగడతానని కాంగ్రెస్ నేత, ఎంఆర్ఎఫ్ కార్మిక సంఘం అధ్యక్షులు ఎంజి రాములు యాదవ్ హెచ్చరించారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రాములు యాదవ్ మాట్లాడుతూ తనపై కక్షపూరితంగానే మంత్రి హరీష్‌రావు బిఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయించారని ఆరోపించారు. ఎంఆర్ఎఫ్ కార్మికులకు ఇళ్ల స్థలాల పేరుతో కోట్లాది రూపాయలను కార్మికుల నుంచి వసూలు చేసింది నిజం కాదా అని నిలదీశారు. ట్రైడెంట్ చక్కర కర్మాగారాన్ని మంత్రి హరీష్‌రావు తన బినామీలతో కొనుగోలు చేశారని, విడతల వారిగా కర్మాగారం భూములను అమ్మేశారని, త్వరలోనే కంపెనీ స్క్రాప్‌ను అమ్మడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని దుయ్యబట్టారు. నియోజకవర్గంలోని నీమ్స్, మహేంద్ర తదితర పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయని దృష్టిలో పెట్టుకుని జహీరాబాద్‌పై మంత్రి డేగకన్ను వేశారని మండిపడ్డారు. నీమ్జ్‌కు పరిసరాలుగా ఉన్న భూములను తన బినామీలతో కొనుగోలు చేశారని ఆరోపించారు. మంత్రి హరీష్‌రావు అవినీతిని నియోజకవర్గం లోని గ్రామ గ్రామాలన ప్రజలకు అవగాహన కప్పిస్తానన్నారు. కాంగ్రెస్ నాయకులు డిపిపి ఉపాధ్యక్షులు ముల్తాని, కో-ఆప్షన్ సభ్యులు మైనుద్దీన్, నాయకులు నాగిశెట్టి, అక్బర్ హుస్సేన్, రాజు నాయక్, మోహన్‌రెడ్డి, కిషన్, నగేష్, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# నర్సాపూర్‌లో ఎమ్మెల్యేగా కమలం అభ్యర్థి గెలుపు ఖాయం

**లక్నో జిల్లా ఎమ్మెల్యే రాజేశ్వర్ సింగ్**



బిజేపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పార్టీ పటిష్టత, నియోజక వర్గ గెలుపుకై అవగాహన కల్పించిన ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం లక్నో ఎమ్మెల్యే రాజేశ్వర్‌సింగ్

**కౌడిపల్లి, ఆగష్టు 24, ప్రభాతవార్త:**
బిజేపిని 1980లో స్థాపించగా 1984 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో పార్టీకి కేవలం రెండు ఎంపి సీట్లు మాత్రమే గెలిపించుకోగా, అందులో ఒకటి తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లాది కావడం విశేషం, రేపు జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సైతం నర్సాపూర్ నియోజక వర్గం నుండి బిజేపి అభ్యర్థి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం, లక్నో జిల్లా సరోజినీ నగర్ ఎమ్మెల్యే రాజేశ్వరీ సింగ్ జోశ్యం చెప్పారు. గురువారం నాడు నియోజక వర్గంలోని కౌడిపల్లి, చిలిపిచెడ్ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. మండల కేంద్రమైన కౌడిపల్లిలోని ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాల్‌లో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాఖేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో లక్నో జిల్లా ఎమ్మెల్యే రాజేశ్వరీ సింగ్ మాట్లాడారు. ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా నర్సాపూర్ నియోజక వర్గానికి రావడం జరిగిందని, అందులో కౌడిపల్లిలో నిర్వహిస్తున్న ముఖ్య కార్యకర్తల సమావేశాన్నికి విచ్చేసినట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగన తర్వాత పరిపాలన మొత్తంలో సిఎం కేసిఆర్ కుటుంబ పాలన చేతిలోకి వెళ్లి పూర్తిగా కమీషన్లతో అవినీతిమైయంగా రాష్ట్రాని మార్చిన ఘనత బిఆర్ఎస్‌కే దక్కుతుందని ఆయన తెలిపారు. బిజేపి పార్టీ కులమతాలకు అతీతంగా అందరిని ఒక్క గొడుగు కిందికి తెచ్చి స్వచ్ఛమైనపాలన అందించేదే మోడీ ప్రభుత్వమని ఆయన గొప్పగా చెప్పారు. బిజేపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని ఇంటింటికి రేషన్ బియ్యం అందిస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో 1.25 కోట్ల జన్‌దన్ ఖాతలను తెరిపించిందని, 40 లక్షల రైతులకు ప్రధాన మంద్రి కిషాన్‌సమ్మేళనం కింది సంవత్సరానికి రూ.6 వేల చొప్పున అందిస్తున్నందని ఆయన గుర్తు చేశారు. 12 లక్షల ఉజ్వల్ కనెక్షన్లు, 2.5 లక్షల ముద్ర లోన్‌లు, 2.5 లక్షల ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం తదితరల సంక్షేమ పథకాలను రాష్ట్రంకు అందించినట్లు ఆయన తెలిపారు. కాని తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, పోలీస్‌ల అండతో బిఆర్ఎస్ పాలన కొనసాగిస్తుందని ఆయన ఎద్దేవ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల స్కూల్‌లలో కనీసం త్రాగటానికి నీరు, మౌళిక సదూపయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆయన తెలిపారు. 3 వేల పాఠశాలలో కనీస మూత్రశాలలు నిర్మించక పోవడంతో విద్యార్థినిలు అత్యాంత్య భయానక వాతావారణంలో విద్యాభ్యాసం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నేడు యావత్తు ప్రపంచ డిజిటల్ యుగంలో ఉంటే తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు డిజిటల్, స్మార్ట్ కంప్యూటర్ విద్యా బోధన కరువైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం పబ్లిక్ సర్వీస్ పరీక్ష పత్రాలను లీకేజీ చేసి, నిరుద్యోగ యువత నోటిలో మట్టి కొట్టిందని ఆయన తెలిపారు. బిజేపి పార్టీ స్థాపించన మొదట్లో కేవలం రెండు ఎంపి సీట్లు రాగా, 1989లో 50 సీట్లు, 1991లో 130, ఆ తర్వాత 160, 180, 284 లోక్ సభ సీట్లు గెలుచుకొగా రాబోయే ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా 400 సీట్లు గెలువడం ఖాయమని రాజేశ్వరీ సింగ్ జోశ్యం చెప్పారు.

వచ్చే ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో బిజేపి డబుల్ రైల్ ఇంజన్ నడిపించి తీరుతామని ఆయన ధీమ వ్యక్తం చేశారు. అనంతరం నర్సాపూర్ మున్సిపాల్ చైర్మెన్ మురళియాదవ్ మాట్లాడుతు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో దొర పాలన చేస్తుందని, బిసి వెనుకబడి జాతుల వారికి ప్రాధాన్యత ఇవ్వడం లేదని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సైతం బిఆర్ఎస్ ఆధినేత అభ్యర్థుల ఖరారులో బిసిలకు కేవలం 10 లోపు కేటాయించకా ఏమాత్రం జనాబా లేని రెడ్డిలకు, రావులకు అధిక మొత్తంలో అభ్యర్థులను ఖరారు చేసి రాష్ట్ర సంపదను దోచుకోవడానికి కేసిఆర్ ప్రయత్నం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. అనంతరం నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేశ్ గౌడు మాట్లాడుతు రాష్ట్రంలో చిన్న చిన్న మండలాలను ఏర్పాటు చేసిన కనీసం ప్రభుత్వ భవనాలను నిర్మించకుండా, 33జిల్లాలను ఏర్పాటు చేసి జిల్లా కలెక్టర్ కార్యాలయాల నిర్మాణంకు రూ. 68 కోట్లు కేటాయించి, అందులో కమీషనులు దండుకుంటారని ఆయన ఆరోపించారు. రెండు మండలాలలో పలు గ్రామాల నుండి యువత బిజేపి పార్టీ తీర్థపుచ్చుకున్నారు. వారికి లక్నో జిల్లా ఎమ్మెల్యే రాజేశ్వరీ సింగ్ కమలం కండువా కప్పి పార్టీలో సాగరంగా స్వాగతం పల్కినారు. ఈ కార్యక్రమంలో వీరి తోపాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగాయిపల్లి గోపి, రాష్ట్ర నాయకులు రఘువీరా రెడ్డి, బిజేపి జిల్లా ఉపాధ్యక్షులు ఖాజిపేట రాజేందర్, ప్రధాన కార్యదర్శి సంఘుసాని సురేష్, జిల్లా ఒబిసి మోర్చా అధ్యక్షులు పాపగారి రమేష్ గౌడు, నర్సాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ గోడా రాజేందర్, చిలిపిచెడ్ మండల పార్టీ అధ్యక్షులు దశరథ్, బిజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ నిఖిల్ గౌడు, ప్రదాన కార్యదర్శి కుమార్, సత్యనారాయణ, శ్రీహరి, సుధాకర్, బిజేపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కర్నాటక ఎమ్మెల్యే

**దౌల్తాబాద్, ఆగస్టు 24ప్రభాతవార్త:**
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆదేశాలతో ఎమ్మెల్యే ప్రవాస్ యోజనలో భాగంగా గురువారం దౌల్తాబాద్ మండలంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో కర్నాటక రాష్ట్రం కుందాపూర్ ఎమ్మెల్యే కిరణ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. పార్టీని బూత్‌స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు కార్యకర్తలు సంసిద్ధం కావాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పాలనతో ప్రజలు విసుగు చెందారని, రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారమే లక్ష్యంగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సతీశ్ ముదిరాజ్, కూరవెంకటయ్య, కుంద్రు నర్సిములు, పూనంచంద్‌లాహోటి, రమేశ్, కే. చంద్రప్ప, మోహన్‌రెడ్డి, అశోక్, మొగులప్ప, బుగ్గప్ప, జంబులప్ప, రాజశేఖర్, నర్సింహారెడ్డి, సత్యప్ప, గోపాల్, వెంకటప్ప, రాములు, సురేశ్, అశోక్, వెంకట్, శ్రీశైలం, సాయప్ప, బసంత్, లక్ష్మి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



పోచారం మున్సిపల్‌కు చెందిన ముస్లీంలకు నిధులు కేటాయించినందుకు చైర్మన్ ఆధ్వర్యంలో మంత్రి మల్లారెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న దృశ్యం.

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 24, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపల్ పరిధిలోని పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను గురువారం మంత్రి మల్లారెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేసినట్లు చైర్మన్ బి. కొండల్ రెడ్డి తెలిపారు. పోచారం మున్సిపల్‌కు చెందిన ఎన్. వసంతకు 60 వేలు, ఫారిన్ సుల్తానాకు 60 వేలు, గోపాల కృష్ణకు 12 వేల చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోచారం మున్సిపల్ పరిధిలోని నారపల్లిలో మైనారిటీలకు దర్గా, ఈద్గాల అభివృద్ధికి 12 లక్షల నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టడం పట్ల ముస్లీంలు చైర్మన్ కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎ సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, మున్సిపల్ బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ. అక్రం అలీ, నాయకులు మోటుపల్లి శ్రీనివాస్, పాషా, నయిం, ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు పించన్ల పంపిణీ

**కీసర, ఆగస్టు24, ప్రభాతవార్త:**
బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే దివ్యాంగులకు ఫించన్లను పెంచడం జరిగిందని దమ్మాయిగూడ మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ నాగాయపల్లి సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్‌గృహకల్ప కాలనీలో దివ్యాంగులకు పెంచిన ఆసరా ఫించన్లు 3016 నుండి 4016 రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌టియు మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగాయపల్లి శ్రీనివాస్, 2వ వార్డు మైనారిటీ అధ్యక్షులు ఎండి మొయినుద్దీన్, ఎస్సీ సెల్ సభ్యులు వెంకటేష్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుస్తా



మంత్రి మల్లారెడ్డిని శాలువాతో సన్మానిస్తున్న మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి

**కీసర, ఆగస్టు24, ప్రభాతవార్త:**
అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. గురువారం బీఆర్‌ఎస్ మేడ్చల్ నియోజకవర్గ అభ్యర్తిగా మంత్రి మల్లారెడ్డిని సీఎం కేసీఆర్ ప్రకటించడంతో మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి ఆద్వర్యంలో పెద్ద ఎత్తున మండల నాయకులు మంత్రి నివాసానికి వెళ్లి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా మ ంత్రి మాట్లాడుతూ పార్టీ గెలుపు కోసం ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చినింగణి బాలరాజు, కోల విజయ్,, చీర క్రిష్ణ, బండిరి మల్లేష్, బాలక్రిష్ణ, నత్తి భూపాల్, రామిడి బల్వంత్‌రెడ్డి, జహంగీర్, సాజిత్ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన పట్నం మహేందర్‌రెడ్డిని గురువారం దామరిగిద్ద సర్పంచ్ మలిపెద్ది వెంకటేశంగుప్తా, ఊరెళ్ల సర్పంచ్ జాంగీర్, మీర్జాగూడ సర్పంచ్ బీమయ్యలు కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. (చేవెళ్ల – ప్రభాతవార్త)

## లక్ష్మాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ సత్తయ్య గుండెపోటుతో మృతి

### -సందర్శించి ప్రగాఢ సంతాపం తెలిపిన మంత్రి మల్లారెడ్డి

**శామీర్‌పేట, ఆగస్టు 24, ప్రభాతవార్త**
లక్ష్మాపూర్ గ్రామ మాజీ సర్పంచు సింగం సత్తయ్య (లీడర్ సత్తయ్య) గుండెపోటుతో మృతిచెందటంతో రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి లక్ష్మాపూర్ గ్రామంను సందర్శించి పార్థీవదేహంకు పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయనతో పాటు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రగాఢ సంతాపం తెలియజేశారు. మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామాభివృద్ధికి సర్పంచుగా సింగం సత్తయ్య గతంలో కృషి చేశారని అన్నారు. బిఆర్‌ఎస్ పార్టీలో కూడ ఆయన పనిచేశారని ఆయన మృతి తీరనిలోటని మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. ఆయన మరణవార్త విన్న పలువురు నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొని ప్రగాఢ సంతాపంను తెలియజేశారు.

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**పెద్దేముల్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** ఉరి వేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. ఎస్‌ఐ కాశీనాథ్ తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా మద్నూర్ గ్రామానికి చెందిన రఘునాథ్ (59)అనే వ్యక్తి పెద్దేముల్ మండలం మన్‌సాన్‌పల్లి గ్రామంలో కూలి పనులు చేసుకుంటు జీవనం సాగించేవారు. ఈ క్రమంలో ఎప్పటి మాదిరిగానే పనులకు వెళుతున్నానని సహచరుడు గంగారం చెప్పి వెళ్ళిపోయాడు. చాల సేపటి తరువాత ఎంతకి తిరిగి రాకపోవడంతో గంగారం అతనితో పాటు పనిచేసే రాములుతో కలిసి వెతకగా పారెస్టు వైపు గల ఫామ్ హౌస్‌లోని వేపచెట్టుకు నైలాన్ తాడుతో తనకు తాను ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇట్టి విషయాన్ని గంగారం అనే వ్యక్తి ఫామ్ హౌస్ సూపర్‌వైజర్ కిరన్‌కు ఫోన్ ద్వారా తెలిపారు. సూపర్ వైజర్ కిరణ్ పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్‌ఐ తెలిపారు.

# దారులు వేరైనా.... గమ్యం ఒక్కటే



బీజేపీ ఎమ్మెల్యే టికెట్ ఆశీస్తున్న నాయకులు

- టికెట్టే లక్ష్యంగా... నలుగురి ప్రయాణం
- షాద్‌నగర్ బీజేపీలో ప్రస్తుత తీరు
- మరీ సామాన్య నాయకులు, కార్యకర్తల దారెటు..?
- బీజేపీ అధిష్టానం మొగ్గు చూపేది ఏవరికో...?
- జాబితను ప్రకటించిన బీఆర్‌ఎస్, కొలిక్కి వస్తున్న కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా...
- ప్రచారంలో పూర్తిగా వెనుకబడుతున్న బిజెపి
- కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలకు దీటుగా నిలబడగలదా...? రాజకీయా విశ్లేషకుల ప్రశ్న

**షాద్‌నగర్, ఆగస్టు 24, (ప్రభాతవార్త) :**
తెలంగాణ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటంతో ఒక పక్క అధికార బీఆర్‌ఎస్ పార్టీ, మరో పక్క ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ నువ్వా నేనా అన్నట్లు ప్రతినిత్యం ప్రజల్లోకి దూసుకుపోతూ వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారు. కానీ ప్రస్తుత పరిస్థితిల్లో షాద్‌నగర్ బీజేపీ పార్టీలో ఎవరికీ ఎమ్మెల్యే టికెట్టు వస్తుందా అనే గందరగోళం నెలకొంది. దీంతో పార్టీ ఎటు తెల్చుకోలేకపోతుంది... ప్రధానంగా పార్టీలో ఎమ్మెల్యే టికెట్టు ఆశీస్తున్న వారిలో పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీవర్ధన్‌రెడ్డి, అందెబాబయ్య, మిథున్‌రెడ్డిలు ఉన్నారు. వీరంతా ఎవరికీ వారు తమ తమ దారిలో ఎమ్మెల్యే టికెట్‌పై ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు విశ్వనీయ సమాచారం.

### దారులు వేరైనా... గమ్యం ఎమ్మెల్యే టికెట్టే...

నియోజకవర్గంలో గత కొంత కాలంగా బీజేపీ పార్టీ గ్రామీణ స్థాయి నుంచి పటిష్టంగా మారుతూ క్రమక్రమంగా పుంజుకుంటుంది. ఈ తరుణంలో రాబోయే ఎన్నికల్లో ఇక్కడ ఎలాగైనా బీజేపీ జెండా ఎగరావేయాలని ఆ పార్టీ అధిష్టానం కసరత్తులు చేస్తుంది. అయితే ప్రస్తుతం నియోజకవర్గంలో అందుకు అనుగుణంగా నలుగురు ప్రధాన నాయకులు ఎమ్మెల్యే టికెట్ ఆశీస్తున్నారు. దీంతో ఎవరికి వారు తమ తమ దారుల్లో ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఒక్కరు ప్రజా సేవను నమ్ముకుంటే మరొకరు పార్టీ పెద్దలను, గత చరిత్రను నమ్ముకున్నారు... ఇంకొక్కరు తమ సామాజిక వర్గాన్ని నమ్ముకుంటే వేరొకరు తండ్రి చరిష్మను నమ్ముకొని టికెట్టు కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాట్లు తెలుస్తుంది.

### మరీ సామాన్య కార్యకర్తల దారేటు...?

పార్టీ గ్రామీణ స్థాయిలో పటిష్టమవుతున్న తరుణంలో టికెటే లక్ష్యంగా అగ్రనాయకులు ఎవరికి వారు విడివిడిగా కార్యక్రమాలు చేసుకుంటూ పోతే ఇక సామాన్య కార్యకర్తలు, నాయకుల దారి ఏటు అంటూ పలువురు రాజకీయా నిపుణులు ఆలోచిస్తున్నారు. ముఖ్యంగా పార్టీలో ఏ నాయకుడి వెంట ఉండాలి... ఏ నాయకుడితో కలిసి పనిచేయాలో ఒక కార్యకర్తకు సరియైన అవగాహన రాకపోతే పార్టీలో గందరగోళం నెలకొనే పరిస్థితి లేకపోలేదు. తమ నాయకులు ఒకరు ఒక కార్యక్రమాన్ని చేపడితే మరొకరు మరో కార్యక్రమాన్ని చేపడుతారు... ఇలా ఒకే సారి రెండు కార్యక్రమాలు వేర్వేరు చోట్లలో, మండలాల్లో చేపట్టినప్పుడు ఆ సామాన్య నాయకుడు, కార్యకర్త ఏ కార్యక్రమానికి వెళుతారు, ఎవరీ వెంట ఉంటాడు అంటూ కొందరు డోలాయమనంగా నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితిలో ఇకనైనా బీజేపీ అధిష్టానం నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి పెట్టి త్వరగా తమ అభ్యర్థిని ప్రకటిస్తే పార్టీ పటిష్టత పెరుగుతుందని విశ్లేషకులు వాపోతున్నారు.

### మొదలైన ప్రతిపక్షాల దూకుడు...

నియోకవర్గంలో ప్రతిపక్షాలు దూకుడు పెంచాయి.... కొద్ది రోజుల క్రితమే అటూ బీఆర్‌ఎస్ పార్టీ తమ అభ్యర్థిగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను ప్రకటించి, ఇటూ కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అని చెప్పకనే చెపుతున్నట్లు సాంకేతాలు సహితం ఇవ్వడంతో నియోజకవర్గంలో ఈ రెండు పార్టీలు తమ స్పీడ్‌ను పెంచుతూ నిత్యం ప్రజల్లో తిరుగుతున్నారు. ప్రజల మధ్యకు వెళ్తు ఎన్నికలకు సర్వం సిద్ధం చేసుకుంటున్నారు. ఏ మాత్రం సందు దొరికిన ప్రజా కార్యక్రమాలతో దూసుకుపోతున్నారు. మరి ఇలాంటి సమయంలో నియోజకవర్గంలో బీజేపీ పార్టీ ఎటు తెల్చుకోలేని పరిస్థితిలో ఉండటంతో ప్రచారంలో సహితం వెనుకబడిపోతుందనేది వాస్తవం. ఇదేవిధంగా కొనసాగితే మాత్రం రాబోయే రోజుల్లో గ్రామీణ స్థాయిలో బీజేపీ పార్టీ మరింత బలహీనంగా మారడం తథ్యమంటున్నారు...

### అధిష్టానం మొగ్గు చూపేది ఎవరికో...?

నియోజకవర్గంలో ప్రస్తుతం బీజేపీ పార్టీ ఎమ్మెల్యే టికెట్టు ఆశిస్తున్న ఈ నలుగురిపై అధిష్టానం ఎవరి వైపు మొగ్గుచూపుతుందోనని చర్చలు మొదలయ్యాయి. ప్రస్తుతం పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి విరివిగా సేవ కార్యక్రమాలు చేపట్టి నిత్యం ప్రజల మధ్య ఉంటునే అటూ పార్టీ పరంగా ఇటూ సేవ పరంగా తన ఉనికిని ఘనంగా చాటుకుంటున్నాడు. మరో సీనియర్ నాయకుడు శ్రీవర్ధన్‌రెడ్డి గత రెండు పర్యాయాలు ఎమ్మెల్యే టికెట్ సాధించి నియోజకవర్గంలో పోటీ చేశారు. అదేవిధంగా ఈ సారి కూడా పార్టీ అధిష్టానం తనకే పార్టీ టికెట్ కేటాయిస్తుందన్న నమ్మకంతో పార్టీ కార్యక్రమాల్లో, అధిష్టానం అప్పజెప్పిన కార్యక్రమంలో నిర్వరామంగా రాణిస్తున్నారు. మరో సీనియర్ నాయకుడు అందెబాబయ్య సహితం తన సామాజిక వర్గాన్ని నమ్ముకొని, ఈటల రాజేందర్ ఆశీస్సులు తనకు పుష్కలంగా ఉన్నాయన్నా నమ్మకంతో ఎమ్మెల్యే టికెట్ తనకే వస్తుందన్న ఆశభావంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఇక యువ నాయకుడు మిథున్‌రెడ్డి ఉమ్మడి మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యుడు ఎపీ జితేందర్‌రెడ్డి తనయుడిగా తన రాజకీయ రంగప్రవేశం చేసి తండ్రి అడుగుజాడల్లో నడుస్తు షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగడానికి తన వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సారి ఎన్నికల్లో నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి నలుగురు నాయకులు పోటీపడుతుండటంతో అధిష్టానం ఎవరివైపు మొగ్గు చూపుతుందోనని నాయకులు, కార్యకర్తలు వేచిస్తున్నారు.

### ఆశవాహులు సహితం పెరుగుతున్నారు.

అధిష్టానం నిర్ణయం ఆలస్యమయ్యే కొద్ది పార్టీ టికెట్‌పై ఆశవాహుల సంఖ్య కూడా భారీగా పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం ఇతర పార్టీలో టికెట్లు రాని కొంత మంది నాయకులు, స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు చేస్తున్న వారు సహితం ఈ బీజేపీ టికెట్‌పై కన్నేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఇదే జరిగితే గత కొంత కాలంగా పార్టీ కోసమే పనిచేస్తున్న ఈ నాయకుల పరిస్థితి ఏమిటో అన్న సందేహాలు లేకపోలేదు. ఏదిఏమైనా ఎన్నికలు సమీపిస్తుండటంతో అందరిలో టెన్షన్.. టెన్షన్... పరిస్థితి నెలకొంది. మరి చూద్దాం బీజేపీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో ఎవరికీ టికెట్ కేటాయిస్తుందో...

# చేవెళ్ల గడ్డా... కాంగ్రెస్ అడ్డా

- -చేవెళ్ల సెంటీ మెంట్‌ను ఆశీర్వదించండి
- - తెలంగాణకు మొదటి ద్రోహి సిఎం కెసిఆర్
- -దళితులను మోసం చేసిన ప్రభుత్వంను గద్దెదించాలి
- -దళిత భూములు ఇవ్వాల్సిన ప్రభుత్వం గుంజుకోవడం ఎంటీ
- -చేవెళ్ళలో నిర్వహించే ప్రజాగర్జనను విజయవంతం చేయాలి
- -రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు



చేవెళ్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**చేవెళ్ల ఆగస్టు 24, ప్రభాతవార్త**
చేవెళ్ల గడ్డ కాంగ్రెస్ పార్టీకి అడ్డ అని..కాంగ్రెస్ పార్టీకి చేవెళ్ల సెంటి మెంట్ కలిసి వస్తుందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధిని గెలిపించి మరోసారి చేవెళ్ల సెంటిమెంట్‌నునిరుపించుకోవాలని తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో ఈ నెల 26న నిర్వహించే ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌బహిరంగ సభ స్థలంను ఏమ్మెల్యే సీతక్క, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్, డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, మాజీ ఏమ్మెల్యే రాంమోహన్‌రెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ళలో కాంగ్రెస్ పార్టీ విజయం సాదిస్తే రాష్ట్ర వ్యాప్తంగా విజయం సాద్యపడుతుందన్నారు. తెలంగాణకు మొదటి ద్రోహి సిఎం కెసిఆర్ అన్నారు. దళితులను మోసం చేసిన ప్రభుత్వంను గద్దెదించాలన్నారు. దళితులకు మూడు ఎకరాలుభూమిని అందిస్తామని చేప్పిన ప్రభుత్వం దళితుల భూములు గుంచుకోవడం ఎంటన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు భూములను అందజేస్తే తెలంగాణ ప్రభుత్వం గుంచుకోవడంపై సిగ్గుచేటన్నారు. చేవెళ్లలో నిర్వహించే ప్రజా గర్జనను చూసి కెసిఆర్‌కు వణుకు పుట్టాలన్నారు. కాంగ్రెస్ పార్టీ దివంగత సిఎం వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి హయంలో పార్టీ కార్యక్రమమైన, ప్రభుత్వ కార్యక్రమమైన చేవెళ్ల నుండి ప్రారంభించారని, చేవెళ్ల నుండి ప్రారంబించిన పథకం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు చెరువయ్యిందన్నారు. దళితులకు, గిరిజనులకు సిఎం కెసిఆర్ ఇచ్చి హమిలు తుంగలో తోక్కాడన్నారు. సిఎం కెసిఆర్ నగరం చుట్టు ఉన్న భూములను దారదత్తం చేస్తూఅమ్ముకుంటున్నారన్నారు. అటవిభూముల్లో ఉన్న గిరిజనులపై దాడులు చేపించిన ఘనత తెలంగాణ ప్రభుత్వంకు దక్కిందన్నారు. తెలంగాణను కాంగ్రెస్‌పార్టీనే ఇచ్చిందని, సోనియా గాంధీ పెట్టిన బిక్షతోబతికిన కెసిఆర్‌ను అప్పుడేజైల్లో పెట్టించాల్సి ఉందన్నారు. రంగారెడ్డి జిల్లాలోని విలువైనభూములను ఫార్మ కంపనీలకు దారాదత్తం చేశారన్నారు. కోకపేటలోని భూములను టిఆర్‌ఎస్ ప్రభుత్వంలో గత పెద్దలు కోనుగోలు చేసి తమ భూములకు విలువలను పెంచుకున్నారన్నారు. బిసిలను బిఆర్‌ఎస్ పార్టీ మోసం చేస్తుందని, బిసిలకు తగిన ప్రాధాన్యతను ఇవ్వకుండా ఓటు బ్యాంకుగా వాడుకుంటుందన్నారు. ఎస్సీ వర్గీకణ కోసం డీల్లీలోమాట్లాడుతానని గత 9 సంవత్సరాల క్రితం చేప్పి ఇప్పటి వరకు ఎందుకు మాట్లాడలేదన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన సిఎం కెసిఆర్‌కు తగిన గుణపాఠం చేప్పాలన్నారు. చేవెళ్ల ప్రాణహిత కోసం దివంగత సిఎం వైఎస్‌ఆర్ భూమిపూజ చేస్తే దానిని కెసిఆర్ విస్మరించారన్నారు. చేవెళ్ల పరిసర ప్రాంతాలకు నీరులేక ఏడారిగా మార్చిన కెసిఆర్‌దేనన్నారు. ప్రభుత్వ భూములు అమ్మగా వచ్చిన 50 వేయిల కోట్లరూపాయలు ఎవరిజెబులోకి వెళ్లినవి చేప్పాలన్నారు. తెలంగాణను తాగుబోతులకు అడ్డగా మార్చారని, ఓటు అనే ఆయుదంతో బిఆర్‌ఎస్‌కు గుణపాఠం చేప్పాలన్నారు. మద్యం ద్వారా అదాయం పెరిగింది తప్పా అభివృద్ధి పెరుగలేదు, జనాభా కూడ పెరుగలేదన్నారు. ఓవైసి, బిఆర్‌ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అవకాశం కల్పించాలన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కష్టపడి పార్టీనిఅధికారంలోకి తీసుకురావాలన్నారు. అధికారంలోకి రాగానే పేదలకు ఐదు లక్షల ఇండ్లు నిర్మిస్తామన్నారు. 4వేల రూపాయల పెంచన్‌ను అందిస్తామన్నారు. బిఆర్‌ఎస్ పార్టీ జెండాను రానున్న రోజుల్లో కనిపించకుండా చేయాలన్నారు. ఈ నెల 26న చేవెళ్లలో నిర్వహించే ప్రజా గర్జన సభకు పెద్ద ఎత్తున జనం తరలిరావాలని, సభను విజయవంతం చేయాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షుడు వెంకట్‌స్వామి, టిపిసిసి కార్యదర్శి మదుసూదన్‌రెడ్డి, అధికారం ప్రతినిధి గౌరిశంకర్, నియోజకవర్గ నాయకులు సున్నపు వసంతం, షాబాద్ దర్శన్, బీంభరత్, సత్యనారాయణరెడ్డి, దేవర వెంకట్‌రెడ్డి, గోనే ప్రతాప్‌రెడ్డి, ఆగిరెడ్డి, పడాల ప్రబాకర్, మద్దెల శ్రీనివాస్, గుండాల రాములు, శ్రీనివాస్ గౌడ్, మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## ఆయిల్ ఫామ్‌తో రైతులకు అధిక లాభాలు

### -ఉద్యానవన శాఖ జిల్లా అధికారి సునందరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఉద్యానవన శాఖ జిల్లా అధికారి సునంద రెడ్డి

**షాబాద్ ఆగస్టు24, ప్రభాతవార్త :**
ఆయిల్ ఫామ్ సాగు చేసి రైతులు అధిక లాభాలు పొందవచ్చునని ఉద్యానవన శాఖ జిల్లా అధికారి సునందరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలం పరిధిలోని సర్దార్ నగర్ గ్రామ సమీపంలో అమృత రాజు వ్యవసాయ క్షేత్రంలో ప్రభుత్వం నూతనంగా చేపడుతున్న ఆయిల్ ఫామ్ పంట సాగు యాజమాన్య పద్ధతులు, ఉపాధిహామీ పథకంలో పండ్ల తోటల పెంపకం రాయితీ వివరాల గురించి రైతులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఉద్యానశాఖ ద్వారా ఆయిల్ ఫామ్ మొక్కలకు ఎకరానికి రూ.1160 డి.డి రూపంలో చెల్లించినచో ఎకరానికి 57 మొక్కలు కంపెనీ వారు రైతులకు అందజేస్తామన్నారు. డ్రిప్ ఇరిగేషన్ ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం బిసి, ఓసి రైతులకు 90శాతం రాయితీపై అందజేస్తామన్నారు. 5 రోజుల పాటు ప్రభుత్వం తరుపున పంటల అధ్యయనానికి ఇజ్రాయిల్ పర్యటనకు వెళ్లామని, అక్కడి అనుభవాలను సాంకేతిక పద్ధతులను రైతులకు వివరించారు. కొత్తగా ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులందరూ మట్టి పరీక్షలు చేయించుకోవాలన్నారు. మట్టి పరీక్షలు ఎలా చేయాలో కిట్టు ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏడిహెచ్ సంజయ్ కుమార్, ఆయిల్ కంపెనీ ప్రతినిధులు, రఘువర్మ, రామకృష్ణ, హెచ్‌వో అశోక్, ఫీల్డ్ ఆఫీసర్స్ ప్రయోద్ కుమార్, శ్రీకాంత్, రాఘవేందర్, రుక్మిణీ, రైతులు, వెంకటయ్య, లింగం, యాదవరెడ్డి, రాజు, పాల్గొన్నారు.

### కొత్తూర్ రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందించాలంటూ తహసీల్దార్‌కు వినతి

**బొంరాస్‌పేట్, ఆగస్టు24, ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండలం కొత్తూర్ గ్రామంలోని 360 సర్వేనంబర్‌లో ఉన్న భూమి సాగుచేసుకుంటున్న రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలుఇవ్వలంటూ తహసీల్ధార్ వెంకటేష్‌కు కెఎన్‌పిఎస్ మండల అధ్యక్షులు అంజిలప్ప వినతిపత్రం అందించారు. కాస్తులో ఉన్న రైతులకు ధరణి పోర్టల్‌లో వివరాలు లేకపోవడం తోపట్టాదారు పాసుపుస్తకాలు రావడంలేదన్నారు. గతంలో పనిచేసిన అధికారులకు పలుమార్లు వినతిపత్రాలను అందించడం జరిగిందని రైతుల సమస్యను రెండు నెలల్లో పరిష్కరిస్తామని హమీ ఇవ్వడం జరిగిందని నేటికి పరిష్కరం కాలేదని వారు తెలిపారు. రైతుల సమస్య పట్ల సానుకులంగా స్పందించిన తహసీల్ధార్ వెంకటేష్ త్వరలోనే పదిరోజులలో విచారణ నిర్వహించి అర్హులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెన్‌పిఎస్ నాయకులు అంజి, బాలరామ్, శ్రీను, పకిరప్ప, తదితరులు పాల్గోన్నారు.

## బైపాస్‌రహదారిలో యూటర్న్ మూసివేత

**ఘట్‌కేసర్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ బైపాస్ రహదారిలో మైసమ్మగుట్టకాలనీ రోడ్డులో ఉన్న యూటర్న్‌ను అధికారులు మూసివేశారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో హైదరాబాద్ నుంచి భూపాలపట్నం (163)కు వెళ్లే జాతీయ రహదారిపై మైసమ్మగుట్టకాలనీకి వెళ్లే చోట రోడ్డు ప్రమాదాలు జరుగుతుండటంతో పోలీసులు మలుపును మూసివేయించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు గాను ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు టోల్‌ప్లాజా ఇంజనీరింగ్ అధికారులు, ఘట్‌కేసర్ పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు సమీక్ష నిర్వహించి ఇక్కడ యూటర్న్ వద్ద ప్రమాదాలు జరుగుతున్నట్లు నిర్ధారించారు. ఈమేరకు టోల్‌ప్లాజా అధికారులు, సిబ్బందితో ఎస్‌ఐ అశోక్ రహదారి మీడియన్‌పై సిమెంట్ బారికేట్లు ఏర్పాటు చేసి యూటర్న్ మూసివేశారు. వాహన దారులు సర్వీస్‌రోడ్డుని వినియోగించుకొని రహదారిని దాటాలని వారు సూచించారు. ఒక నెల రోజులు పాటు పరిశీలించిన తర్వాత పర్మనెంట్‌గా దీనిపై తగిన చర్యలు తీసుకోనున్నట్లు ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు.

### శ్రీనిధి యూనివర్సిటీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**ఘట్‌కేసర్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** అనుమతి లేకుండా శ్రీనిధి యూనివర్సిటీ పేరుతో విద్యార్థుల నుంచి అక్రమంగా ఫీజులు వసూళ్లకు పాల్పడిన శ్రీనిధి కళాశాల యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ పట్టణంలో గురువారం ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం నుంచి బస్‌టెర్మినల్ వరకు ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. శ్రీనిధి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగించారు. ఈసందర్భంగా సంతోష్ మాట్లాడుతూ శ్రీనిధి యాజమాన్యం విద్యార్థులు తల్లిదం డ్రుల నుంచి లక్షల రుపాయలు వసూలు చేసి మోసానికి పాల్పడిందన్నారు. యూనివర్సిటీ గుర్తింపు లేకుండా నడుపుతూ అక్రమార్జనే ధ్యేయంగాఅవినీతి, అక్ర మాలకు పాల్పడుతుంగా అధికారులు ముడుపులు పుచ్చుకొని ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం గర్హనీయమన్నారు. 400 నుంచి 500 మంది విద్యార్థులు ఏలాంటి గుర్తింపు లేని శ్రీనిధిలో యూనివర్సిటీలో అడ్మిషన్లు పొందారని మొదటి సంవత్సరం నష్టపోయారని దీనిపై సీఎం కేసీఆర్, మంత్రి కెటిఆర్‌లు తక్షణమే స్పందించి మోసపోయిన విద్యార్థులను ఆదుకోవాలని శ్రీనిధి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి తీగల అరుణ్, నాయకులు శ్యామ్, బాలాజీ, నిఖిల్, మనీష్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు

## రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో లక్ష మెజారిటీ సాధిస్తా



బండారి లక్ష్మారెడ్డిని శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేస్తున్న బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు గూడూరు అంజనేయులుగౌడ్

**కీసర, ఆగస్టు24, ప్రభాతవార్త:**
రాబోయే ఎన్నికల్లో లక్ష మెజారిటీ సాధిస్తానని ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం నాగారం మున్సిపాలిటీకి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ అభ్యర్థి గూడూరు అంజనేయులుగౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి లక్ష మోజారిటీతో గెలిపించాలని కోరారు. సీఎం కేసీఆర్ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతానని అన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై ప్రజల్లో పూర్తి నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమొరెల్లి సుధాకర్‌రెడ్డి, జలీల్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## చంద్రయాన్-3 విజయం పట్ల విద్యార్థుల హర్షం




దేవరయాంజాల్‌లో విద్యార్థుల ర్యాలీ జాతీయ జెండాలతో హర్షం వ్యక్తం చేసిన విద్యార్థులు, పాల్గొన్న ఉపాధ్యాయులు, నాయకులు

**శామీర్‌పేట, ఆగస్టు 24, ప్రభాతవార్త**
చంద్రయాన్-3 విజయవంతం కావటం పట్ల ఇస్రో శాస్త్రవేత్తలకు విద్యార్థులు అభినందనలు, హర్షం వ్యక్తం చేశారు. గురువారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్‌లో సెంట్ మేరీస్ పాఠశాల విద్యార్థులు జాతీయ జెండాలతో మెరా భారత్ మహాన్ అంటూ వివిధ వార్డులలో ర్యాలీ నిర్వహించారు. దేశ ప్రజల కలల్ని ఆశయాలను నిజం చేస్తూ దేశ ప్రతిష్టను చంద్రయాన్-3 విజయవంతం చేయటానికి కృషి చేసిన ఇస్రో శాస్త్రవేత్తలకు దన్యవాదాలు తెలియజేశారు. దీనిలో పాల్గొన్న కరస్పాండెంట్ నీరజ, ప్రిన్సిపల్ మైఖల్, మాజీ ఎంపిటిసి బి.జైపాల్‌రెడ్డిలు పేర్కొంటూ చంద్రయాన్-3 విజయవంతం జరగటం చారిత్రాత్మకమన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ ఉపసర్పంచు తిరుపతి శంకర్‌గౌడ్, కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వి.మురళీగౌడ్, కిసాన్‌సెల్ అధ్యక్షులు ధర్మారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ నిర్వహణలో బాధ్యతాయుతంగా పనిచేసి గుర్తింపు తెచ్చుకోవాలి



కారుణ్య నియామకాల పత్రం అందజేస్తున్న జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 24, ప్రభాతవార్త:** ఉద్యోగ నిర్వహణలో తమ విధులను సక్రమంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో కారుణ్య నియామకాల కింద జిల్లా వ్యాప్తంగా 11 మందికి నియామకపత్రాలను అందజేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడుతూ వివిధ శాఖలకు సంబంధించిన కార్యాలయాల్లో పనిచేస్తూ మరణించిన వారికి వారి వారసులకు విద్యార్హతను బట్టి ప్రభుత్వ ఉద్యోగంలో నియామకాలు ఉంటాయని తెలిపారు. కారుణ్య నియామకాల కింద జిల్లా వ్యాప్తంగా మొదటి విడతలో 28 మందికి నియామకపత్రాలు అందజేయగా గురువారం 11 మందికి కారుణ్య నియామకాల కింద నియామకపత్రాలను అందజేయడం జరిగిందన్నారు. నూతనంగా నియామకమైన ఉద్యోగులు తమ ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు. కారుణ్య నియామకం పొందిన ఉద్యోగులు తమ బాధ్యతలను సక్రమంగా నెరవేర్చి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాక్షించారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరి ప్రియ, కలెక్టరేట్ ఏఓ రాంమోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

## మేకగూడ సర్పంచ్‌ను విధుల నుంచి తొలగింపు

### -ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ హరీష్ కుమార్

**నందిగామ ఆగస్టు24, ప్రభాతవార్త :** నందిగామ మండలం మేకగూడ సర్పంచ్ పాండు రంగారెడ్డిని విధుల నుండి తోలగిస్తూ జిల్లా కలెక్టర్ హరీష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపిడివో బాల్ రెడ్డి తెలిపారు. పంచాయతీ పరిధిలో జరిగిన పనులో నిధులు దుర్వినియోగంపై సంజాయిషీ కోరుతూ సర్పంచ్ ,ఉప సర్పంచ్ గ్రామ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేసిన సర్పంచ్ నుండి ఎలాంటి సమాధానం రాకపోవడంతో విధుల నుండి తోలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ విషయమై సర్పంచ్‌ను సంప్రదించగా కాంగ్రెస్ సర్పంచ్‌గా కోనసాగడం ఇష్టంలేని కొందరూ అధికార పార్టీ నేతలు పారిశ్రామికవేత్తలతో కలిసి ఉద్దేశపూర్వకంగానే తనపై నిందారోపణలు మోపి విధుల నుండి తోలగింపుజేశారని సర్పంచ్ పేర్కొన్నారు.


పాఠశాలలో చంద్రాయన్ విజయోత్సవ సంబరాలు చేసుకుంటున్న విద్యార్థులు

## ఖమ్మపల్లిలో చంద్రయాన్ సంబరాలు

**మునిపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త:** చంద్రయాన్-3 విజయవంతం కావడంతో మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో గురువారం విద్యార్థులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు జాతీయ జండాలను చేతబూని పాఠశాల నుంచి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఇస్రో శాస్త్రవేత్తలకు జయ జయ ద్వానాలు చేస్తూ, భారత్ మాతాకీ జై నినాదాలతో గ్రామంలోని పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శాస్త్రవేత్తల పనితీరును కొనియాడారు.

**శ్రీ సత్యసాయి పాఠశాలలో..**


శ్రీసత్యసాయి పాఠశాలలో చంద్రయాన్-3 విజయోత్సవ సంబరాలు చేసుకుంటున్న విద్యార్థులు

**సదాశివపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త:** చంద్రాయన్-3 ఘన విజయం సాధించిన సందర్భాన్ని పురష్కరించుకుని పట్టణంలోని శ్రీ సత్యసాయి పాఠశాల నందు విద్యార్థులు ఉపాధ్యాయులు గురువారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు జాతీయ పతకాలను చేతబూని పాఠశాల నుంచి గాంధీ చౌక్ మీదుగా పోలీసు ఠాణా వరకు ఇస్రో శాస్త్రవేత్తలను స్మరించుకుంటూ నిర్వహించిన ర్యాలీ ఆకటుకుంది. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రామక్రిష్ణారెడ్డి, ఇంచార్జి ప్రిన్సిపాల్ జయ, పిఈటి ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయులు సంధ్యారాణి, శ్రీదేవి, రజిత, తబసుమ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన మాజీ సర్పంచ్ రాములు గౌడ్


బిజెపి ఖండువా కప్పుకుంటున్న మాజీ సర్పంచ్ రాములు గౌడ్

**కొండాపూర్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** మండలంలోని చిమల్దరీ కొన్నాపూర్ మాజీ సర్పంచ్ రాములు గౌడ్ గురువారం భారతీయ జనతా పార్టీలో చేరారు. ఉత్తర ప్రదేశ్ లక్నో పట్టభద్రుల ఎమ్మెల్సీ అవినాష్‌పటేల్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన రాములు గౌడ్‌ను పార్టీ ఖండువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితుడినై బిజెపిలో చేరినట్లు రాములు గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పడటం తధ్యమని రాములు గౌడ్ జ్యోషం చెప్పారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఆకుల సాయికుమార్, రాష్ట్ర నాయకులు రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే, అసెంబ్లి కన్వీనర్ రాములు, నాయకులు నర్సింహారెడ్డి, ఎల్లయ్య, చిమల్దరి కొన్నాపూర్ శక్తి కేంద్ర ఇంచార్జి వీరేశం, మండల నాయకులు ప్రవీణ్, ప్రశాంత్, రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయంలో టిబి నిక్షయ్ దినోత్సవం

**ఝరాసంగం, ఆగస్టు 24, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలోని కేంద్రీయ విద్యాలయంలో గురువారం టిబి నిక్షయ్ దివస్‌ను పురష్కరించుకుని కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు టిబిపై మెడికల్ అధికారిణి కల్పన, టిబి సూపర్‌వైజర్ నాగరాజులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మెడికల్ అధికారిణి కల్పన, టిబి సూపర్‌వైజర్ నాగరాజు, ల్యాబ్ టెక్నిషియన్ వసంత్‌రావు, టిబి నోడల్ అధికారి మార్తమ్మ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బ్యాగరి నర్సింలు అదృశ్యం

నాగల్‌గిద్ద, ఆగస్టు 24, ప్రభాతవార్త: మండలంలోని ఎర్రబోగడ గ్రామానికి చెందిన బ్యాగరి నర్సింలు అదృశ్యమైన సంఘటనకు సంబంధించి ఎస్ఐ సిద్ది రాములు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఎర్రబోగడ గ్రామానికి చెందిన బ్యాగరి నర్సింలు (42) ఈ నెల 17వ తారీఖున ఇంటి నుంచి వెళ్లిపోయాడన్నారు. నర్సింలు రాక కోసం కుటుంబ సభ్యులు ఎదురు చూసి బందువులు, సన్నిహితుల వద్ద ఆచూకి కోసం వెతికినా ప్రయోజనం లేకపోవడంతో నర్సింలు భార్య బుజ్జమ్మ గురువారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## న్యాల్‌కల్‌లో నీటి ట్యాంకుల శుభ్రం

**న్యాల్‌కల్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని తాగు నీరు సరఫరా చేసే వాటర్ ట్యాంక్‌లను పంచాయితీ కార్మికులు పరిశుభ్రం చేశారు. గ్రామంలోని ఆయా వీధుల్లోని నీటి ట్యాంకులను పంచాయితీ కార్మికులు మల్లి కిష్టన్న పరిశుభ్రం చేశారు. గ్రామంలోని వాటర్ ట్యాంకులను ఎప్పటికి అప్పుడు పరిశుభ్రం చేస్తూ గ్రామస్థులకు స్వచ్ఛమైన తాగు నీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు కిష్టన్న వివరించారు. గ్రామస్థుల ఆరోగ్యం కొరకు నిరంతం పరిశుభ్రత పాటిస్తున్నట్లు మల్లి కిష్టన్న వివరించారు.

## రేషన్‌డీలర్ల సమస్యలకు పరిష్కారం చూపండి

**హుస్నాబాద్, ఆగస్టు24, ప్రభాతవార్త** రేషన్‌డీలర్ల కమిషన్ జాప్యంపై ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఈ విషయంలో ప్రభుత్వానికి మీ ద్వారా నివేదిక పంపించాలని హుసాఆ్నబాద్ రెవెన్యూడివిజనల్‌అధికారి బెన్‌షాలోమ్‌ను కలిసి డీలర్ల రాష్ట్ర మరియు జిల్లా శాఖల సంఘం కన్వీనర్ దొమ్మాట రవిందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దేశెట్టి తిరుపతి, కోశాదికారి తాడూరి లక్ష్మణ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కరీముద్దీన్, హుస్నాబాద్‌కు చెందిన మాటూరి గోపిలు కలిసి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు.

## బిందు సేద్యం రైతులకు మేలు

**నంగునూర్, ఆగస్టు 24, ప్రభాతవార్త :** బి ందు సేద్యం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో 90 శాతం సబ్సీడి ద్వారా 31 మంది రైతులకు స్ప్రింక్లర్ల సెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండల పరిధిలోని అయా గ్రామాలలో 250 మంది రైతులకు స్ప్రింక్లర్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రత్యేక చొరవతో రైతులకు సబ్సీడిపై స్ప్రింక్లర్లను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అయిల్ ఫామ్ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కోల రమేష్‌గౌడ్, సర్పంచ్ పంగ కుమార్, మండల రైతుబంధు అధ్యక్షులు బద్దిపడగ కిష్టారెడ్డి, నాయకులు వేణుచక్రవర్తి, అయిలయ్య, ప్రశాంత్, ఇమ్రాన్, సాగర్, సంపత్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో అల్గిరెడ్డి వర్సెస్ పొన్నం..!?

**అధిష్టానంపై అలుగుతున్న అల్గిరెడ్డి.. హుస్నాబాద్ కోసం పట్టుపడుతున్న పొన్నం**



హుస్నాబాద్ నియోజకవకేంద్రంలో కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు పొన్నం, అల్గిరెడ్డి

**హుస్నాబాద్, ఆగస్టు24, ప్రభాతవార్త :** శాసనసభ సాధారణ ఎన్నికల్లో రంగంలో నిలిచేందుకు గతంలో ప్రభాత వార్త చెప్పినట్లుగానే కరీంనగర్ మాజీ పార్లమెంట్‌సభ్యులు పొన్నం ప్రభాకర్‌గౌడ్ పట్టుబడుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో హుస్నాబాద్ నియోజకవర్గాన్ని నమ్ముకుని గడప గడపకు గత కొన్నాళ్ళుగా పర్యటిస్తున్న మాజీ శాసనసభ్యులు అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి కర్చీఫ్ వేసుకున్నా సీటు నాదేనని భావించిన అతనికి కాదని పొన్నం ప్రభాకర్‌కు ఎలా అవకాశమిస్తారని అలుగుతున్నట్లు సమాచారం. ఈ మేరకు ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఛీఫ్ ఎనుముల రేవంత్‌రెడ్డితో మాటలు కూడా బంద్ చేసినట్లు వినికిడి. అఖిల భారత కాంగ్రెస్‌పార్టీ రాహుల్‌గాంధీ భారత్‌జోడోయాత్రకు సైతం సేనలను తరలించిన తనను కాదని ప్రభాకర్‌తో సఖ్యత చూపిస్తుండటం అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి తట్టుకోలేకపోతున్నారని కాంగ్రెస్ శ్రేణులు అంటున్నాయి. ఈ విషయంపై రేవంత్‌రెడ్డితో ప్రభాకర్ స్పందించి గత సాధారణ ఎన్నికల్లో ఓటమి పాలైన అల్గిరెడ్డి పార్టీని విడిచి తెలంగాణ పార్టీలోక వెళ్ళి వచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ తాను పార్లమెంట్‌లో ప్రాణాలకు తెగించి గొడవ పడ్డ తీరును చెప్పుకుంటున్నట్లు సమాచారం. తెలంగాణ తెచ్చిన తనను కాదని పార్టీకి ద్రోహం చేసి వెళ్ళిన అల్గిరెడ్డిని అక్కున చేర్చుకుంటారా అని ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. అదే కాకుండా హుస్నాబాద్ నియోజకవర్గంలో రెడ్డి సామాజిక ఓట్ల కోసం పలువురు ఇతర పార్టీలకు చెందిన వారు సైతం బరిలో నిలుస్తున్నారని ఈ సమయంలో అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డికి సీటు కేటాయించి ఓటమి పాలు కావడం ఎలా సమంజసమని ఎదురు ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది. హుస్నాబాద్ నియోజకవర్గంలో గీతకార్మికుల సామాజికవర్గం నుండి పోటీ చేయాలనుకునే తనకు కలిసివచ్చే అంశాన్ని పరిగణలోకి తీసుకోవాలని అధిష్టానానికి సూచిస్తున్నట్లు సమాచారం. గతంలో కమ్యూనిష్టు పార్టీ తరపున మాజీ శాసనసభ్యులు స్వర్గీయ దేశిని చినమల్లయ్య ఆరుమార్లు విజయం సాధించిన విషయాన్ని గుర్తుంచాలని పార్టీకి చెప్పినట్లు సమాచారం. కాంగ్రెస్‌పార్టీకి అనుకూల సమయాన్ని తీసుకోకుండా రిస్కు తీసుకుని సీటు గల్లంతయ్యేలా ఉండకూడదని చెప్పినట్లు వినికిడి. అదే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి పోటీలో నిలిస్తే అటు బిజెపి పక్షాన బొమ్మ శ్రీరాంచక్రవర్తి, జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, లేదా కర్ణకంటి మంజులారెడ్డిలు పోటీలో నిలుస్తారని ఇదే కాకుండా ఫార్వర్డ్‌బ్లాక్ పార్టీకి చెందిన గవ్వ వంశీధర్‌రెడ్డి సైతం బరిలో నిల్చునేందుకు సిద్దంగా ఉండి రెడ్డి సామాజిక ఓట్లకు గండికొట్టేందుకు తయారుగా ఉన్నారని అంటున్నారు. దీలా ఉండగా కాపు సామాజికవర్గానికి చెందిన బొమ్మ శ్రీరాంచక్రవర్తి కాంగ్రెస్ పార్టీకి సహకరించే అవకాశాలు దాదాపుగా తక్కువగా ఉంటాయని చెప్పవచ్చు. నిగూఢంగా బొమ్మ శ్రీరాంచక్రవర్తి సిట్టింగ్ శాసనసభ్యులు అయిన వొడితెల సతీష్‌కుమార్‌కు అండగా నిలివనున్నట్లు సమాచారం. హుస్నాబాద్ అసెంబ్లీ శాసనసభ అభ్యర్థిత్వం విషయంపై స్వయంగా పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను కలిసినపుడు హుస్నాబాద్ అసెంబ్లీ స్థానంలో పోటీ చేస్తారా అని ప్రశ్నించగా ప్రజలందరూ ఆహ్వానిస్తే తాను ఆలోచిస్తానని నర్మ గర్భంగా నవ్వుతూ సమాధానమిచ్చారు. దీంతో హు స్నాబాద్ అసెంబ్లీ స్థానంలో పొన్నం ప్రభాకర్‌గౌడ్ రంగంలో నిల్చుంటాడని దాదాపుగా స్పష్టంగా అర్థమ వుతోంది. ఏదేమైనా హుస్నాబాద్‌లో అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డికి ప్రతికూల పవనాలు వీస్తున్నాయని చెప్పకతప్పదు.

**నేడు గాంధీభవన్‌లో 'ఎహుస్నాబాద్ అభ్యర్థిగా నామినేషన్‌కు దరఖాస్తు**

కరీంనగర్ మాజీ పార్లమెంట్‌సభ్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ హుస్నాబాద్ శాసనసభ అభ్యర్థిగా పోటీ చేసేందుకుగాను హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో దరఖాస్తు చేయనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు ప్రకటించాయి. ఈ మేరకు శుక్రవారం పొన్నం ప్రభాకర్‌గౌడ్ నామినేషన్‌కు దరఖాస్తు చేసుకోనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు ప్రకటిం చాయి.


అగ్నిప్రమాదంలో దహనమైమవుతున్న డైనోసార్ ప్రతిమ

## డైనోసార్ పార్క్ వద్ద అగ్నిప్రమాదం

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కోమటిచెరువు వద్ద నూతనంగా నిర్మిస్తు డైనోసార్ పార్కులో గురువారం సాయంత్రం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో పార్కులో నిర్మాణ దశలో ఉన్న డైనోసార్ ప్రతిమ దగ్ధమైంది. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అర్పివేశారు. సంఘటనలో పెద్దమొత్తంలో నష్టం వాటిలినట్లు తెలుస్తుంది. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు.

## ప్రమాద భీమా చెక్కు అందజేత

**హుస్నాబాద్, ఆగస్టు24, ప్రభాతవార్త** పట్టణంలోని గాయత్రి బా ్యంక్‌లో ఖాతా కలిగిన చిగురుమామిడి మండలం సీతారాంపూర్ గ్రామానికి చెందిన అనుమాసుల రవిందర్‌రెడ్డి ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా అతని ఖాతాకు ప్రమాద భీమా ఉన్నందున గురువారం రోజున హుస్నాబాద్ సీఐ ఎర్రల కిరణ్ చేతుల మీదుగా రూ 1లక్ష50వేల చెక్కును బ్రాంచ్ మేనేజరు రామకృష్ణ మృతుని భార్య లతకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాయత్రి బ్యాంకులో రూ 6వందలతో ఖాతా తీసిన ప్రతీ ఒక్కరికి ఈ ప్రమాద భీమా వర్తిస్తుందని సూచించారు. ఈ ప్రాంత ప్రజలు గాయత్రి బ్యాంక్ సేవను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది కిషన్, జీవన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బాలికల కళాశాలకు స్థలం మంజూరు చేయండి

**అక్కన్నపేట, ఆగస్టు24, ప్రభాతవార్త** అక్కన్నపేట మండలానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిన గిరిజన బాలికల కళాశాల కొరకు 15 ఎకరాల స్థలం కేటాయించాలని ఎంపిపి మాలోతు లక్ష్మీభీలునాయక్ గురువారం రోజున ఎంపిడివో సత్యపాల్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాల నిర్మాణం కొరకు మండల కేంద్రంలోని 387 సర్వేనంలో రోడ్డుకు ఆనుకుని ప్రభుత్వ స్థలం ఉందని ఆ భూమిలో సర్వే నిర్వహించి స్థలం కేటాయించాలన్నారు. భవిష్యత్తులో అక్కన్నపేటకు డిగ్రీ కళాశాల కూడా మంజూరయ్యే అవకాశాలు ఉన్నాయని కావున 15 ఎకరాల స్థలం కేటాయించాలన్నారు.

## ఎమ్మెల్యేను సత్కరించిన పాస్టర్స్ అసోసియేషన్


ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌ను సత్కరిస్తున్న పాస్టర్స్ అసోసియేషన్

**హుస్నాబాద్‌రూరల్, ఆగస్టు24, ప్రభాతవార్త**

హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడవ సారి ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ పేరును రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడం పట్ల హుస్నాబాద్ పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గురువారం రోజున ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌ను హన్మకొండలోని తమ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మూడవ సారి సైతం ఎమ్మెల్యే సతీష్‌కుమార్ భారీ మెజారిటీతో గెలుపొందాలని ప్రత్యేక ప్రర్థనలు చేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అసోసియోషన్ ప్రెసిడెంట్ ఇసాక్, కార్యదర్శి సొలోమోన్, కోశాధికారి ప్రవీణ్, ఉపాధ్యక్షులు ప్రేమ్‌కుమార్, చైర్మెన్ మలాకీ, గౌరవ అధ్యక్షులు బాబు, ముఖ్య సలహాదారులు మోజెస్, సహాయ కార్యదర్శి డేవిడ్, సభ్యులు మార్క్, ముత్యానాయక్, ప్రకాష్‌రెడ్డి, ఆనంద్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మిగులు భూమికి హద్దులు ఏర్పాటు చేయండి

**హుస్నాబాద్‌టౌన్, ఆగస్టు24, ప్రభాతవార్త** పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయం వెనుక సర్వేనం 12లో 6ఎకరాల భూమిలో 2ఎకరాల ప్రభుత్వ భూమి సైతం ఉందని, ఆ భూమికి సంబందించిన ఎలాంటి పత్రాలు లేని కొంత మంది రాజకీయ నాయకులు కబ్జా చేసి ఆక్రమించారని ఈ భూమిలో సర్వేయర్‌తో సర్వేనిర్వహించి ప్రభుత్వ భూమిని కాపాడాలని హుస్నాబాద్ ఆర్డీవో బెన్‌షాలోమ్‌తో పాటు మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్‌లకు అఖిలపక్ష నాయకులు గురువారం రోజున వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌టిసి నియోజకవర్గ ఇంచార్జ్ అయిలేని మల్లిఖార్జునరెడ్డి, బిఎస్‌పి నాయకులు దేగల వెంకటేష్, బిఎస్‌పి నాయకులు శంకర్, ఆల్‌ఇండియా ఫార్వడ్ బ్లాక్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ నాయకులు పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ ఉన్నారు.


ఆర్డీవోకు వినతి పత్రం అందిస్తున్న నాయకులు


మంత్లీ క్రైమ్ సమావేశంలో సూచనలు చేస్తున్న రమణకుమార్

## సెప్టెంబర్ 9న మెగా లోక్ అదాలత్
## రాజీ మార్గంతో మేలు : ఎస్పీ రమణకుమార్

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** సెప్టెంబర్ 9న నిర్వహించే మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకుని రాజీ మార్గంలో కేసును పరిష్కరించుకుని కక్షిదారులకు మేలు కల్గుతుందని జిల్లా ఎస్‌పి యం రమణకుమార్ సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారులతో నెలవారి క్రైమ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి రమణకుమార్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల వివరాలను ఆయా ఠాణాల అధికారులను అడిగితెలుసుకున్నారు. కేసుల విచారణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన పద్దతులపై అధికారులకు తగు సూచనలు చేశారు. శాంతి భద్రతల పరిరక్షణకు తమ తమ పోలీసు ఠాణాల పరిధిలో విజిబుల్ పోలీసింగ్ ద్వార ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఆన్‌లైన్ మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కేడి, సస్పెక్ట్‌ల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. ఆన్‌లైన్ మోసాలకు గురైన వ్యక్తులు వెంటనే 1930 నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని వివరించారు. అదనపు ఎస్‌పి పి అశోక్ వర్టికల్ పనితీరులో మెరుగైన ప్రదర్శన కనబర్చి అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను పరిమిత పరిధిలో ఉంచిన ఠాణా ఎస్‌హెచ్‌ఓలను అభినందించారు. వర్టికల్‌లో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన అధికారులకు, సిబ్బందికి రివార్డులు అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో నేరాలు అదుపులో ఉన్నాయని, సబ్ డివిజన్‌లలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు నిర్వహించాలని డిఎస్‌పిలకు సూచించారు. నేరాల నియంత్రణలో సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ స్వచ్ఛందంగా వారి వారి గ్రామ ప్రధాన కూడళ్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా గ్రామస్థులను ప్రోత్సాహించాలన్నారు. హైవేలు, ధాబాల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా సంబంధిత యజమానులకు సూఛించాలన్నారు. కార్యక్రమంలో సంగారెడ్డి, పటాన్‌చెరు, జహీరాబాద్, నారాయణఖేడ్ డిఎస్‌పిలు రమేష్‌కుమార్, పురుషోత్తం, వి రఘు, వెంకట్‌రామిరెడ్డి, ఎస్‌బి ఎన్స్‌పెక్టర్ శివలింగం, బి రమేష్, జిల్లా సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## నిరుపేదలను ఆదుకోవడమే ఆర్యవైశ్య మహాసభ లక్ష్యం
**రాష్ట్ర కార్యదర్శి : గంప శ్రీనివాస్**


అర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 24, ప్రభాతవార్త :** సంగారెడ్డి జిల్లా జోగిపేట పట్టణానికి చెందిన నిరుపేద వైశ్యుడు కొడిప్యాక నాగరాజు అనారగ్యోంతో రక్త కణాల సమస్యతో అర్థిక ఇబ్బందులు పడుతుండడంతో ఈ విషయం తెలుసుకున్న జిల్లా అర్యవైశ్య మహాసభ అధ్వర్యంలో వైశ్య నాయకుల సహకారంతో రూ.17 వేల అర్థిక సహాయం గురువారం అందించారు. ఈ సందర్భంగా అర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి గంప శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నాకర్ మాట్లాడుతూ అర్యవైశ్య మహాసభ అధ్వర్యంలో కుల, మతాలకు అతీతంగా సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అర్యవైశ్య మహాసభ అధ్వర్యంలో ఎంతో మంది నిరుపేద కుటుంబాలకు చెందిన నూతన వధువులకు పుస్తెమట్టెలు అందించడం జరగుతుందన్నారు. చేర్యాలలో నిరుపేద కుటుంబాలకు చెందిన అర్యవైశ్యులకు ఉపాధి నిమిత్తం కుట్టు మిషన్లు, వెట్ గ్రైండర్, ఫ్లోర్ మిల్లు అందించడం జరిగిందన్నారు. భవిష్యత్‌లో పేదలను అదుకోవడానికి మరిన్ని సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అర్యవైశ్య మహాసభ నాయకులు హేమలత, పుల్లూరు శివకుమార్, వాణి, తడకమడ్ల శంకరయ్య, ఓంకార్, రాజేంద్రప్రసాద్, గంప కృష్ణమూర్తి, వీరేశం, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## కాసులాబాద్ కాంగ్రెస్ గ్రామ కమిటీ నియామకం

**మిరుదొడ్డి, ఆగస్టు 24, ప్రభాతవార్త :** దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అదేశాల మేరకు గురువారం మండల పరిధిలోని కాసులాబాద్‌లో గ్రామ పార్టీ నూతన కమిటీని నియమించారు. గ్రామశాఖ అధ్యక్షులుగా మదూరి నరేష్‌కుమార్, ఉపాధ్యక్షులుగా పంజాల వెంకట్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా నక్క స్వామి, ఎస్సీ విభాగం అధ్యక్షులుగా ముత్యాల రామచంద్ర ం, ఓబీసీ అధ్యక్షులుగా రంగబోయిన శ్రీను, కిసాన్ సెల్ అధ్యక్షులుగా రంగబోయిన పర్శరాములు, యూత్ అధ్యక్షులుగా బోయిని నాగభూషణం, మీడియా ఇంచార్జిగా మదూరి సత్యనారాయణ, బూత్ లెవెల్ ఏజెంట్ తాళ్లపల్లి బాలరాజు, తరుణ్, రాజు, రాజయ్య, స్వామి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.


నియామకం పత్రాన్ని అందిస్తున్న దృశ్యం

## విధుల్లో చేరిన సబ్ రిజిస్ట్రార్ అధికారులు

**కంది, ఆగస్టు 24, ప్రభాతవార్త:** మండలంలోని కాశీపూర్ గ్రామంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో బదిలీ వచ్చిన సబ్ రిజిస్ట్రార్ 1, 2 అధికారులు గురువారం విధుల్లో చేరారు. సదాశివపేట నుంచి సబ్ రిజిస్టార్ 2 షేర్ అలీ, కొల్యూర్ రిజిస్టార్ కార్యాలయం నుంచి హన్మంతరావులు బదిలీపై సంగారెడ్డి (కాశీపూర్) సబ్ రిజిస్టార్ కార్యాల యంలో బాధ్యతలు స్వీకరించారు. బాధత్యలు స్వీకరించిన సబ్ రిజిస్టార్ అధికారులను కార్యాలయ అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించారు.

## రోడ్డు పనులను పరిశీలించిన కార్పోరేటర్


రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పోరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, ఆగస్టు 24, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రామచంద్రారెడ్డి నగర్ కాలనీలో 30 లక్షోల రూపాయలతో కొనసాగుతునన సిసి రోడ్డు పనులు గురువారం కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ యాదవ్ అధికారులు, కాలనీ వాసులతో కలిసి పర్యవేక్షించారు. కాలనీలోని కమ్యూనిటీ హాల్ నుంచి గణేష్ మండపం వరకు రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతుండటంతో రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్థంభాలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ ఏఈ సంజీవ్‌కు ఫోన్‌లో సూచించానని కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ పేర్కొన్నారు. 12 మీటర్ల రోడ్డు విస్తరణ కానుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు చంద్రశేఖర్ గుప్త, జగన్నాథ్‌రెడ్డి, వాసుదేవ్, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ డీఈ నరేందర్, ఏఈ ప్రభు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## టిప్పర్‌ను ఢీకొన్న కంటైనర్.. ఇద్దరు మృతి

**రామచంద్రాపురం, ఆగస్టు 24, ప్రభాతవార్త:** టిప్పర్‌ను కంటైనర్ ఢీకొన్న సంఘటనలో ఇద్దరు వ్యక్తులు అక్కడికి అక్కడే మృతి చెందిన సంఘటన సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలంలోని కొల్లూర్ ఔటర్ రింగ్‌రోడ్డుపై గురువారం తెల్లవారు జాము చోటు చేసుకుంది. సిఐ సంజయ్‌కుమార్ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మహారాష్ట్రకు చెందిన రెండు టిప్పర్‌లు ఔటర్ రింగ్ రోడ్డు ఎక్కి గచ్చిబౌలి వైపు వెళుతుండగా ఓ టిప్పర్ సాంకేతిక కారాణాలతో ఆగిపోవడంతో రోడ్డు పక్కనే రెండు ఇప్పర్‌లను నిలిపేసి రిపేరు చేస్తున్న తరుణంలో అటుగుండా వచ్చిన కంటైనర్ ఆగి ఉన్న టిప్పర్‌ను ఢీ కొట్టడంతో టిప్పర్‌ను రిపేరు చేస్తున్న మధ్యప్రదేశ్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు ములుసింగ్ బధౌరియా (41), ధర్మేందర్ సింగ్ (35)లు అక్కడికి అక్కడే మృతి చెందారన్నారు. కంటైనర్‌ను తోలుతున్న డ్రైవర్, పక్కనే కూర్చున్న క్లీనర్‌లకు గాయాలయ్యాయన్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.

## విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి


విద్యార్థులకు నగదు అందజేస్తున్న దృశ్యం

**నంగునూర్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కెనరా బ్యాంకు మేనేజర్ హరీష్ అన్నారు. మండల పరిధిలోని పాలమాకుల, రాజగోపాల్‌పేట, బద్దిపడగ పాఠశాలలో 6,7,8వ తరగతి చదువుతున్న 6 గురు ఎస్సీ విద్యార్థులకు కెనరా బ్యాంకు విద్యాజ్యోతి పథకం ద్వారా ఒక్కొక్కరికి రూ.2500 చొప్పున ఎస్సీ విద్యార్థులకు ఉపకార వేతనాన్ని అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడే తల్లిందద్రులకు విద్యను బోధించిన ఉపాధ్యాయులకు మంచి పేరు వస్తుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, కెనరా బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## బిఎస్పీ అభ్యర్థిగా పోటీ చేస్తా : సిద్దు రావణ్

**జహీరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** రానున్న శాసన సభ ఎన్నికల్లో జహీరాబాద్ అసెంబ్లి స్థానం నుంచి బహుజన సమాజన్ సమాజ్ అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు బిఎస్‌పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిద్దు రావణ్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సిద్దు రావణ్ మాట్లాడుతూ పార్టీ అభ్యున్నతికి పాటుపడుతున్న వ్యక్తులకే బిఫారం అందించనున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సూచించినట్లు గుర్తు చేశారు. జహీరాబాద్ నియోజకవర్గం నుంచి మాల సామాజికి వర్గానికి చెందిన వారికే జహీరాబాద్ టికెట్ అని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఖరారు చేశారని సిద్దు రావణ్ పేర్కొన్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ

**ఝరాసంగం, ఆగస్టు 24, ప్రభాతవార్త:** రోడ్డుపై వెళుతున్న వాహనాలను తనిఖీ చేయడంతో పాటు డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తులకు బ్రీత్ టెస్టింగ్ చేశారు. గురువారం సాయంత్రం పోలీసు ఠాణా పరిధిలోని క్రిష్టాపూర్ పరిధిలో అటుగా వెళుతున్న వాహన చోదకులను ఆపి పరీక్షించారు. మద్యం సేవించి వాహనాలను తోలరాదని ఎస్ఐ క్రిష్టాగౌడ్ హెచ్చరించారు.